RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శుక్రవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 205 | జులై 11, 2025 | వెల : రూ.3-00



అధ్వానంగా మారిన రహదారి

2లో..

# కల్తీ కల్లు ఘటనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

**- కల్తీ కల్లు ఘటనపై స్పందించిన కేటీఆర్ - మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్**



**వేద న్యూస్, డెస్క్:**

కూకట్‌పల్లిలో వెలుగుచూసిన కల్తీ కల్లు ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొంటూ, బాధితుల పట్ల ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై స్పష్టమైన డిమాండ్లు చేశారు. అదే సమయంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై సామాజిక మాధ్యమ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. కల్తీ కల్లు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న బాధితులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి విషాదకరమైన సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. "ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ బుల్డోజర్" అంటూ ప్రస్తుత పాలనను అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు



గ్యారెంటీలను గాలికొదిలేసి, ప్రజలు అడగని బుల్డోజర్ పాలనను ముందుకు తెచ్చిందని ఆరోపించారు. పేదలకు రూ.4000 పెన్షన్, మహిళలకు మహాలక్ష్మి పథకం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు వంటి కీలక హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. మహానగరంబుల్డోజర్ పాలనను ముందుకు తెచ్చిందని ఆరోపించారు. పేదలకు రూ.4000 పెన్షన్, మహిళలకు మహాలక్ష్మి పథకం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు వంటి కీలక హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. మహానగరం నుంచి మారుమూల పల్లెల వరకు బుల్డోజర్ రాజ్యం నడుస్తోందని, తెలంగాణ ప్రజలు మేల్కోవాలని "జాగో తెలంగాణ జాగో" అంటూ పిలుపునిచ్చారు.



## కాంగ్రెస్ కు పాలించే సత్తా లేదు

**- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**వేద న్యూస్, మెట్ పల్లి ప్రతినిధి :**

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే,జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ ఆదేశాలతో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభానికి రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు, గురుకులాల మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ

మిగతా 3వ పేజీలో..

## అక్రమ మట్టి తవ్వకాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

**వేద న్యూస్, ముస్తాబాద్ :**

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామ శివారులో నిబంధనలకు విరుద్ధంగా మట్టి త్రవ్వి తరలిస్తున్నరన్న వారిపై టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించారు. సమాచారం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ ఆధ్వర్యంలో దాడులు చేయగా 05 ట్రాక్టర్లు, ఒక జేసిబి స్వాధీనం చేసుకొని తదుపరి చర్యలు నిమిత్తం

మిగతా 3వ పేజీలో..



## కాలం చెల్లిన మందులు నమ్మితే చర్యలు

**వేద న్యూస్, శాయంపేట:**



శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామం గల రైతు మిత్ర ఫర్టిలైజర్ షాపు ను మండల వ్యవసాయ అధికారిగా గంగా జమున, సహాయ వ్యవసాయ సంచాలకులు పరకాల, శాయంపేట పోలీసు సిబ్బందితో కలిసి ఫెర్టిలైజర్ షాపుని ఆకస్మికంగా తనిఖీ చేశారు. 60 కంపెనీలకు సంబంధించిన బయోమందులు ,30 కంపెనీలకు సంబంధించి గడువు తీరిన రసాయన పురుగుమందులను, గడువు తీరిన ఇఫ్కో కంపెనీకి చెందిన నానో యూరియాను మండల వ్యవసాయ అధికారి పట్టుకొన్నారు. గడువుతీరిన మందులను అనుమతి లేని బయోమందులను నిల్వ చేయరాదన్నారు. రైతులకు అమ్మ రాదని అమ్మితే చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి గంగాజమున హెచ్చరించారు.



## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**- నిబంధనల ప్రకారం ఎరువులు,విత్తనాలు విక్రయించాలి**
**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వేద న్యూస్, ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలంలోని ఎరువులు విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎరువులు, విత్తనాల స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని విక్రయదారులను, అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం ముస్తాబాద్ మండలంలోని శ్రీనివాస్ ఎరువులు విత్తనాలు, కోరమండల్ మన గ్రోమోర్, విక్రయ దుకాణాలను , గోదాములను, ఆవునూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎరువులు..విత్తనాలు దుకాణాల్లో ఎరువులు, విత్తనాలను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ ఎరువులు.. విత్తనాలు, కోరమండల్ మన గ్రోమోర్ విక్రయ దుకాణాలలో, ఆవునూరు లోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్ రిజిస్టర్ మరియు స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేయగా కోరమండల్ మన గ్రోమోర్ గోదాములో యూరియా స్టాక్ లేనట్లు గమనించి సదరు దుకాణంకు నోటీసులు జారీ చేయవలసిందిగా తెలిపారు. సదరు నోటీసులకు సరైన సంజాయిషీ సమర్పించి యూరియా స్టాక్ వెంటనే తెప్పించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని , కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని విక్రయ యజమానులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలి బేగం,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అధ్వానంగా మారిన రహదారి

- యుద్ధ ప్రాతిపాదికన మరమ్మతులు చేపట్టాలి
- జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ డిమాండ్

**వేద న్యూస్, వేములవాడ :**



వేములవాడ పట్టణం నుంచి అయ్యోరుపల్లి, రామన్నపేట మధ్యలో రహదారి అధ్వానంగా మారింది. కొద్ది నెలల క్రితం లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం చేపట్టిన సందర్భంలో అదే సమయంలో అక్కడున్న వ్యవసాయానికి సంబంధించిన రైతు ఆ రోడ్డు మధ్యలో నుంచి పైప్ లైన్ గురించి కందకం తవ్వడం వల్ల ఇప్పుడు ఈ రోడ్డు వెంబడి వెళ్లే ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. సాయంత్రం వేళల్లో చాలావరకు వాహనదారులకు ప్రమాదాలు తప్పడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డు మధ్యలో నుంచి పైపు వేసిన వ్యక్తి మీద, చర్యలు తీసుకొని యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు చూడాలని జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ డిమాండ్ చేశారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**వేద న్యూస్, చొప్పదండి :**



చొప్పదండి మండలంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సుడి గాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చొప్పదండి మున్సిపాలిటీ ద్వారా కొనుగోలు చేసిన ఇంటింటి నుండి తడి చెత్త, పొడిచెత్త సేకరించే 40 లక్షల రూపాయల విలువ గల ఐదు నూతన వాహనాలను ప్రారంభించడంతో పాటు, జవహర్ నవోదయ విద్యాలయంలో 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అనంతరం విద్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్నకొండ గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో మదేలయ్య స్వామి గుడి వద్ద నూతన%శీ%గా ఏర్పాటు చేసిన బోర్ మోటార్, రాజన్నల కులస్తుల గొర్రె మేకల సహకార మార్కెట్టులో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైటును ప్రారంభించి, బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. గురుపౌర్ణమి పురస్కరించుకుని మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నోట్ బుక్స్ పంపిణీ చేసిన చింత వెంకన్న



**వేద న్యూస్, మరిపెడ :**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని చోక్లా తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న ఆధ్వర్యంలో చోక్లా తండ ,మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న, విద్యార్థిని,విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చోక్లా తండ స్కూల్ హెచ్ఎం జగన్, టీచర్ అరుణ , అంబేద్కర్ పూలే మహాజన సంఘం కమిటీ సభ్యులు చింత దిలీప్, గంగుల వెంకటేష్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ పకడ్బందీగా నిర్వహిద్దాం

- ఎస్పీ మహేష్. బి గితే

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**



బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ -ఎక్స్ ఐ విజయవంతం కోసం అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ గా నిర్వహించాలని ఎస్పీ మహేష్. బి గితే అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యలయంలో అపరేషన్ ముస్కాన్ టీమ్ లో ఉన్న అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆపరేషన్ ముస్కాన్ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లాలో ఉన్న పరిశ్రమలు,హోటల్స్ వ్యాపారసముదాయాలు, గోదాములు,మెకానిక్ షాపులు,హోటల్స్, ఇటుక బట్టిలు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈసం వత్సరం జులై 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,వివిధ డిపార్ట్మెంటు అధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా గడిచిన 10 రోజులలో 31 మంది పిల్లలని గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందని,18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 03 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు,సిఎంపీ చైర్పర్సన్ అంజయ్య,సి.ఐ లు నాగేశ్వరరావు,ఎస్.ఐ లు లింబద్రి, లక్పతి, అసిస్టెంట్ లేబర్ అధికారి నజీర్ హమ్మద్, మెడికల్ హెల్త్ నుండి నయుమ్ జహార్, విద్య శాఖ నుండి శైలజ,ఏ ఏఎస్ఐ ప్రమీల,మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా,పోలీస్అధికారులు, సిబ్బంది అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.


# పర్యవేక్షణ బాధ్యత జవాన్లదే

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**



క్షేత్ర స్థాయి లో పారిశుధ్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణ బాధ్యత జవాన్ల దే అని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. నగర పరిధి లోని 4,5,6 డివిజన్ ల పరిధి లోని టైలర్ స్ట్రీట్ కుమార్ పల్లి మార్కెట్ రెడ్డిపురం పెగడపల్లి డబ్బాలు ప్రాంతాల్లో గురువారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి సానిటేషన్ నిర్వహి తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించిన కమిషనర్ హాజరు లో నమోదు చేసిన సిబ్బంది ఏరియా లో ఎక్కడ పని చేస్తున్నారో తనిఖీ చేశారు. ఏరియాలో ఎంత మంది జవాన్ లు విధులు నిర్వహిస్తున్నారు? జవాన్ లకు సిబ్బంది కి సమన్వయం ఉందా? లేదా? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. జవాన్ లకు సిబ్బంది విధులను నిరంతరం పర్యవేక్షించాలని స్వచ్ఛ ఆటో లు, ట్రాక్టర్ లు ప్రతి రోజు ఎన్ని ట్రిప్పులు వేస్తున్నారో పరిశీలించాలని ఆయా ప్రాంతాల్లో డ్రైన్ లను ఎన్ని సార్లు శు భ్రం చేస్తున్నారో అవగాహన ఉండాలని సిబ్బంది విధి నిర్వహణ విషయం లో తప్పుడు సమాచారం అందిస్తే సంబంధిత జవాన్ల ను సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. శానిటేషన్ తదుపరి ట్రేడ్ కలెక్షన్ వసూలు చేసే బాధ్యత జవాన్ల దే నని జవాన్ల కు కేటాయించిన డివిజన్ లలో 100 శాతం గృహాల నుండి చెత్త సేకరణ తడి పొడి చెత్త ను వేరు చేసి సేకరించాలని స్వచ్ఛ ఆటో లకు తడి పొడి చెత్త ను వేయడానికి వీలుగా వేరు వేరు. కంపార్ట్ మెంట్ లు ఉండాలని జవాన్ల కు కేటాయించిన ఏరియా లో ట్రేడ్ లైసెన్స్ లేకుండా దుకాణాలు నడిపితే సంబంధిత జవాన్ పెనాల్టీ చెల్లించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్, ఏఈ హరికుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు అనిల్, ప్రకాశ్, జవాన్ లు తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేయించుకోవాలి




- కలెక్టర్ ఇలా త్రిపాఠి

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ఓటర్ల నమోదు మార్పులు,చేర్పులు,బీ ఎల్ ఓ యాప్ తదితర విషయాలపై బూత్ లెవెల్ ఆఫీసర్స్, బూత్ లెవెల్ సూపర్వైజర్స్ కు జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారము ఎన్నికల సంఘ నియమావళిని అనుసరించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండడం అనేది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ఏ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం బి ఎల్ ఓ లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి బి ఎల్ ఓ మీ ప్రాంతంలో ఉన్న అన్ని విషయాలపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి ఉండి ఫామ్ 6,7,8 లకు సంబంధించిన ఓటర్ల నమోదు పై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని,పరిపూర్ణమైన ఓటర్ల జాబితాను నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి తహశీల్దార్ హేమలత, నాయబ్ తహసీల్దార్ కోటేశ్వరి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, శ్రీను, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు మహేందర్ రెడ్డి, స్పందన రెడ్డి, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది హర్ష,ఇమ్రాన్,గణేష్ రాధా, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు

**వేద న్యూస్, చొప్పదండి :**



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు ఉదయం జ్ఞాన సరస్వతి అమ్మవారికి అభిషేకాలను నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవీన్ కుమార్లు భక్తులకు పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవలు అశేష భక్త జన సంద్రంలో నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారి పల్లకి సేవలో తరించి అమ్మవారి కృపకు పాత్రులైనారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.



## ఆరు అడుగుల పూరిగుడిసెలో..!

టప్ప్..టప్ప్..టప్ప్ పడుతు వస్తున్నా వస్తున్నా
అని చెపుతుంది వాన చినుకు..
కానీ ఎక్కడని పడుకోను కన్నాలున్న ఆరు అడుగుల
పూరిగుడిసెలో...!
వర్షం రాకతో పిల్లలను నా రెక్కల మాటున ముడుచుకొని
కూర్చోండి నిద్ర పోతుంటే...
ఎక్కడని పడుకోను కన్నాలున్న ఆరు అడుగుల
పూరిగుడిసెలో..!
గంజి నీళ్ల ముంత కూడా వర్షపు నీటిలో పడవలా
తెలియాడుతుంటే...
ఎక్కడని పడుకోను కన్నాలున్న ఆరు అడుగుల
పూరిగుడిసెలో..!
ఉరుముల శబ్దాలతో పిల్లల ఆకలి కేకలు శృతి
కలుపుతుంటే...
ఎక్కడని పడుకోను కన్నాలున్న ఆరు అడుగుల
పూరిగుడిసెలో..!
మృత్యువుతో పోరాడుతున్న పెనిమిటి వర్షము చినుకులో తడిసి
ముద్దయి గజగజ వణుకుతూ
ఉంటే..
ఎక్కడని పడుకోను కన్నాలున్న ఆరు అడుగుల
పూరిగుడిసెలో..!
అర్హత కలిగిన అన్ని కుటుంబాలకు గృహాలను అందించాలనే
లక్ష్యంతో ప్రభుత్వాలు అవలంభిస్తున్న ఇళ్ల పథకం అమలు
చేస్తున్నందులకు అభినందనలు తెలుపుతూ..
ప్రభుత్వం ఇళ్ల పకథం
ద్వారా అర్హులైన
నిరుపేదలకు గూడు
కల్పించాలని కోరుకుంటూ..



**మంజుల పత్తిపాటి,**
**మాజీ డైరెక్టర్**
**ఆలేరు వ్యవసాయ**
**మార్కెట్ కమిటీ,**
**యాదాద్రి భువనగిరి**
**జిల్లా, తెలంగాణ రాష్ట్రం.**

# స్కైలాబ్ ఉపగ్రహానికి 46 ఏండ్లు

- **చనిపోతామని భయం గుప్పెట్లో ప్రజలు..!**
- **స్కైలాబ్ బంగాళాఖాతంలో పడడంతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు**
- **ఆరోజు పుట్టిన కొంతమందికి స్కైలాబ్ అని నామకరణం**



**వేద న్యూస్, చొప్పదండి :**

సరిగ్గా 46 సంవత్సరాల కిందట ఇదే రోజు ప్రజలంతా భయభ్రాంతులకు గురైనారు. వార్తలు విని ఆనాడు ప్రజలంతా తీవ్ర భయాందోళనలకు గురై ఇక అందరూ చనిపోతారని వార్తలు వెలువడినాయి. ఆనాడు శాస్త్రజ్ఞులు కనిపెట్టిన స్కైలాబ్ ఉపగ్రహాన్ని కక్ష్య లో ప్రవేశపెట్టేందుకు శాస్త్రజ్ఞులు విశ్వ ప్రయత్నాలు చేశారు. కానీ ఆ ప్రయత్నాలు బెడిసి కొట్టడంతో ఆనాడు రేడియో వార్తలు విని స్కైలాబ్ నివాసాల మీద పడబోతుందనే వార్తలు రావడంతో అందరూ తీవ్ర భయానికి గురయ్యారు. చాలామంది వారికి ఉన్న విలువైన వస్తువులను బావులలో గోతులలో గోడలలో పదులపరుచుకున్నారు. ఎలాగూ స్కైలాబ్ మనపైననే పడుతుందని భావనతో వారి వద్ద ఉన్న మేకలు కోళ్లు ఇతర ఇతర జంతువులను కోసుకొని విందులు చేసుకున్నారు. ఏ నోట విన్న ఇక కొద్దిసేపట్లో చనిపోతామని మానసిక ఆందోళన ప్రతి ఒక్కరిలో ఉండేది. చిన్న పెద్ద అందరూ భయం గుప్పెట్లో బతికారు నిమిషం నిమిషం ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితులలో



స్కైలాబ్

వారి ప్రాణాలను అరచేతులు పెట్టుకొని కొట్టుమిట్టాడారు. ఆనాటి భారత దేశ ప్రధాని ఇందిరాగాంధీ ప్రత్యేక చొరవతో శాస్త్రజ్ఞులు దీనిని జనవాసాల మీద పడకుండా చేయాలనే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో స్కైలాబ్ ఉపగ్రహం బంగాళాఖాతంలో పడడంతో పెను ప్రమాదం తప్పింది. మళ్లీ రేడియో ప్రసారాలలో స్కైలాబ్ ఉపగ్రహం బంగాళాఖాతంలో పడిందని వార్తలు వెలువడటంతో మనందరం బతికి బయటపడ్డామని ఆనందాలతో మళ్ళీ హిందూ వినోదాలతో ప్రజలంతా మునిగారు. ఈ సంఘటన జరిగి సరిగ్గా నేటికీ 46 సంవత్సరాలు అవుతుంది. ఈరోజున పుట్టిన కొందరికి స్కైలాబ్ అనే పేరునే నామకరణం చేశారు. ఇప్పటికి వారిని పిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో చొప్పదండి మండల పరిధిలోని మంగళపల్లి గ్రామానికి చెందిన కందుల మల్లయ్య చంద్రమ్మ దంపతులకు అదే రోజు కుమారుడు జన్మించారు. అప్పటిదాకా చనిపోతామని భయంతో ఉన్న ఆ కుటుంబం ఉపగ్రహం బంగాళాఖాతంలో పడిపోవడంతో ఇక బతుకుతామని ఆశను పెంచుకున్నారు. ఇదే సమయంలో వారికి కుమారుడు జన్మించడంతో అతనికి స్కైలాబ్ గౌడ్ అని పేరును నామకరణం చేశారు.

**- నా కొడుకు పేరు స్కైలాబ్ గౌడ్ అని పెట్టుకున్న :కందుల చంద్రవ్వ**

ఆరోజు మా ఇంట్లో అందరం ఏడ్చుకుంటూ ఉన్నాం. ఇక అందరం చనిపోతామని భయపడి పోయాం. పైనుండి ఏది వచ్చి పడుతుందని మస్తు భయపడ్డా. స్కైలాబ్ గ్రహము బంగాళాఖాతంలోని నీళ్లల్లో పడ్డదని తెలిసింది. అదే సమయంలో నాకు కొడుకు పుట్టాడు. నా కొడుకు నేను స్కైలాబ్ గౌడ అని పేరు పెట్టుకున్నాను.



స్కైలాబ్ తల్లి చంద్రవ్వ

## అక్రమ మట్టి తవ్వకాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

ట్రాక్టర్లు, జేసిబి వాటి డ్రైవర్లను ముస్తాబద్ పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పడం జరిగింది.ఈసందర్భంగా టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి త్రవ్వకలు జరిగిన, రవాణా చేసిన కేసులు తప్పవని,జిల్లాలో ఎక్కడైనా మట్టిని తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయాలంటే ముందస్తుగా సంబంధించిన శాఖ నుండి అనుమతిపొందాలని అన్నారు. లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లా పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టిని తరలించినా,తవ్వకాలు చేసినా,నిల్వ చేసినా సమాచారం అందించాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల'లో ఎంపీలకు 40 శాతం కోటా ఇవ్వండి




వేద న్యూస్, డెస్క్ :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పార్లమెంటు సభ్యులకు కూడా భాగస్వామ్యం కల్పించాలని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎంపీలకు 40 శాతం కోటా కేటాయించాలంటూ ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈరోజు ఓ లేఖ రాశారు. ఈ నిర్ణయం ద్వారా పేదలకు మరింత న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యేల మాదిరిగానే ఎంపీలు కూడా ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులని రఘునందన్ రావు తన లేఖలో పేర్కొన్నారు. అందువల్ల, ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో తమకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని మొత్తం 17 మంది ఎంపీలకు ఈ కోటాను వర్తింపజేయాలని ఆయన సూచించారు. దీనివల్ల లబ్ధిదారుల ఎంపికలో సహేతుకత, పారదర్శకత పెరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎంపీగా పనిచేశారన్న విషయాన్ని రఘునందన్ రావు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**- సీఐ బొల్లం రమేష్ - రౌడీ షీటర్ అనిల్ అలియాస్ గుమ్మా అరెస్ట్**

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్:**

కొంతకాలంగా పోలీసులకు చిక్కకుండా అజ్ఞాతంలో ఉన్న రౌడీషీటర్ ఆటకట్టించారు మిల్స్ కాలనీ పోలీసులు. గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ ఆడెపు అనిల్ అలియాస్ గుమ్మా అత్యాయత్నాలు, హత్య, దారిదోపిడి వంటి తీవ్రమైన నేరాలతో పాటు పలు బెదిరింపు కేసుల్లో ముఖ్య నిందితుడిగా ఉన్నాడు. వరంగల్ తో పాటు హైదరాబాదులో కూడా పలు కేసులలో నిందితుడిగా ఉన్నాడు. త్వరలో ఆడెపు అనిల్ అలియాస్ గుమ్మాపై పీడీ చట్టం అమలు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ తెలిపారు. రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో ఉండాలని శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని సీఐ హెచ్చరించారు.



## కాంగ్రెస్ కు పాలించే సత్తా లేదు

సందర్భంగా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మల్లాపూర్ మండలంలో వేలాదిమంది కార్యకర్తలతో ర్యాలీగా తరలి బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి నీరాజనం పలుకుతున్నారని, తెలంగాణ దొంగల పాలయింది. ఎప్పుడు ఎప్పుడు ఈ కాంగ్రెస్ పార్టీ దరిద్రం వీడుతుందో అని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. స్థానికల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గ్రామ గ్రామాన విజయ దుందుభి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ అన్యాయమైందని రేవంత్ రెడ్డి తొడగొట్టి అంటే కేటీఆర్ అన్ని ఆధారాలతో ప్రెస్ క్లబ్ కి వెళితే రేవంత్ రెడ్డి తోక ముడిచిండని అన్నారు. కాంగ్రెస్ కు పాలించే సత్తా లేదని అర్థమైందని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి మంగళారతులతో నీరజనం పలుకుతున్నారని అన్నారు. దురదృష్టవశత్తు బిజెపి కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై ప్రజలను,రైతులను కష్టాల పాలు చేస్తుందని అన్నారు.డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ బిజెపి డ్రామాలాడుతుందని నిధులన్ని గుజరాత్ కు మళ్ళిస్తుందని అన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో వైన్ షాపులు బంద్

**వేద న్యూస్, డెస్క్:**

మందు బాబులకు తెలంగాణ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. రెండు రోజుల పాటు వైన్ షాపులు బంద్ చేస్తున్నట్లు వెల్లడించింది. హైదరాబాద్ మహానగరంలోని సికింద్రాబాద్‌లో బోనాల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ఈ మేరకు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జులై 13వ తేదీ ఉదయం 6:00 నుండి 15వ తేదీ ఉదయం 6:00 గంటల వరకు సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ హైదరాబాద్ పరిధిలోని వైన్స్ షాపులు, బార్లు బంద్ ఉంటాయని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళి జాతర (బోనాలు) సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సెంట్రల్ జోన్ పరిధిలో గాంధీ నగర్ డివిజన్.. అలాగే ఈస్ట్ జోన్ పరిధిలో చిలకల గూడ డివిజన్‌లోని చిలకలగూడ, లాలాగూడ, వారాసిగూడ.. అదే విధంగా నార్త్ జోన్ పరిధిలో బేగంపేట డివిజన్, గోపాలపురం డివిజన్ పరిధిలో గోపాలపురం, తుకారాం గేట్, మారేడుపల్లితోపాటు మహంకాళి డివిజన్ అంటే.. మహంకాళి, రామ్ గోపాల్‌పేట, మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్యం షాపులన్నీ మూసి ఉంటాయని ఆ ఉత్తర్వుల్లో వివరించారు.

## అక్రమ వడ్డీ వ్యాపారస్తులపై పోలీసుల కొరడా



**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**

జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై గురువారం ఉదయం పోలీసులు కోరాడా ఝులిపించారు. 20 టీమ్ లగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న ఎనమిది మందిని అదుపులోకి తీసుకొని సుమారుగా 60,00,000. రూపాయల విలువ గల వివిధ డాక్యుమెంట్లతో పాటుగా తాకట్టు పెట్టుకున్న 4 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోస్వాధీనం చేసుకొన్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించిన, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు తమకు ఉన్న అత్యవసర పరిస్థితి,తాత్కాలిక అవసరాల కోసం అధిక మొత్తంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎస్పీ కోరారు. ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని, ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయినా అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని,అలాగే స్థానిక పోలీసు వారికి ఫిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

అప్పు తీసుకోవడం,ఇవ్వడం నేరం కాదు కానీ ఆర్బిఐ నియమ నిబందనలు,తెలంగాణా మనిలెండింగ్ చట్టంలోని నిబందనల ప్రకారం చట్ట బద్దంగా ఎవరైనా లైసెన్స్ తో అప్పులు ఇవ్వవచ్చు, తీసుకోవచ్చు అని చట్ట విరుద్ధంగా అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

వేద న్యూస్
శుక్రవారం, జులై 11, 2025

# అర్హులందరికీ 'ఆసరా' పింఛన్లు ఇవ్వాలి




**వేద న్యూస్,శాయంపేట:**

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం శాయంపేట మండల కమిటీ శాయంపేట మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందచేశారు. అనంతరం మండల అధ్యక్షుడు వంగర సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణలో 50 సంవత్సరాలు నిండిన పద్మశాలి అర్హులైన వారందరికీ జియో ట్యాగ్ తో సంబంధం లేకుండా ఆసరా పింఛన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 1500 మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆ పరంపర నేటికీ కొనసాగుతున్నదని ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలని అన్నారు. చేనేత ,పవర్ లూమ్స్ కార్మికులకు సరిపడా పని లేక పని భద్రత లేని కారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే ఆత్మహత్యల నివారణకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి అర్హులైన వారందరికీ ఐదు వేల రూపాయల ఆసరా ఇవ్వాలని అన్నారు. చేనేత కార్మికులు చనిపోతే వారి స్థానంలో వారి భార్యలకు ఆసరా పింఛన్ ఇవ్వవలసి ఉండగా గత ప్రభుత్వము ఇవ్వలేదు. నేటి ప్రభుత్వం కూడా అదే బాటలో కొనసాగుతున్నారనీ మరణించి పెండింగ్ లో ఉన్న చేనేత కార్మికుల స్థానంలో వారి భార్యలకు ఆసరా పింఛను వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం శాయంపేట మండల ప్రధాన కార్యదర్శి సామల ధనుంజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దిడ్డి రమేష్ ,జిల్లా నాయకుడు బాసని బాలకృష్ణ,పద్మశాలి మండల మహిళా అధ్యక్షురాలు బాసని శాంత,మండల నాయకులుచిందం రవి, బాసాని మల్లికార్జున్ , దిడ్డి ప్రభాకర్,ముదిగొండ సంతోష్, మోత్కూరి సత్యనారాయణ,కొండ ముకుందం , వనం దేవరాజు, కోమటి శేఖర్, దాసరి రవి, రంగు మహేందర్, గొట్టిముక్కుల రాజు , బంక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యల పరిష్కార దిశగా..
# తెలంగాణ రైజింగ్ ప్రోగ్రాం




**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి**

తెలంగాణ రైసింగ్ 100 డేస్ ప్రోగ్రాంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ స్థానిక 20వ వార్డు రెడ్డి కాలనీమాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి తో కలిసి వార్డులో పర్యటించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా 20వ వార్డులో కోతుల సమస్య కుక్కల బెడద ఎక్కువగా ఉందని,రోడ్డు మీద పోయే వాహనదారుల మీద పడి గాయాల పాలు చేస్తున్నాయని అన్నారు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మంచిగలేదని,వార్డులో ఉన్నటువంటి అన్ని హౌస్ డ్రైనేజ్ కనెక్షన్ల ను యు జి డి లో కలిపినట్లయితే వార్డులో దోమల సమస్య పూర్తిగా తగ్గే అవకాశం ఉందన్నారు. అదే విధంగా వార్డులో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని డ్రైనేజీని ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని అక్కడక్కడ చౌరస్తాల్లో వేసినటువంటి చెత్తను వెంటనే తీయించాలన్నారు. వార్డులో ప్రధాన చౌరస్తాల్లో పెద్ద లైట్లు అమర్చాలని కొన్ని ప్రదేశాల్లో లైటింగ్ సరిగా లేకపోవడం వల్ల గంజాయి,మద్యం తాగేవారు జమ అవుతున్నారన్నారు. సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కారం అయ్యేలా చూస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ లు వెంకటరమణ,శ్వేత,శంకర్, హనుమాన్,ప్రసాద్,వార్డ్ ఆఫీసర్ సురేష్,చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు, జవాన్ శేఖర్,శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక
# సదుపాయాలు కల్పించాలి

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాధికారి ఎంఈఓ బాలాజీ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న మాట్లాడుతూ దామరచర్ల మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాలలో పేద వర్గాలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. సరిపడా బాత్రూల సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థినిలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్యూరిఫైడ్ వాటర్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. పేద విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేటట్టు ప్రణాళిక తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాను ప్రసాద్, శివ,మధు,సూర్య లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.


# లయన్స్ క్లబ్ నూతన కమిటీ సభ్యులకు సన్మానం



**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ బి.యం నాయుడు కి,ట్రెజరర్ లయన్.నారాయణ రావులకి జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేసి వారికి అభినందనలు తెలిపిన జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మునిర్ అహ్మద్ షరిఫ్. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు బి.యం నాయుడు మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన నాకు సేవా రంగంలో స్పూర్తిదాయకం మా అమ్మ నాన్నలని వారికి నా కృతజ్ఞతలు అన్నారు. నాలో ఉన్న సేవా దృక్పథం చూసి సేవరంగంలో నన్ను ప్రోత్సహించిన మిత్రులు శ్రేయోభిలాషులకూ పేరు పేరున ధన్యవాదములు అని అందరి సహకారంతో భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ భాధ్యత ఇచ్చిన లయన్స్ క్లబ్ వారి నమ్మకం నిలుపుకుంటాను అని అన్నారు. నూతనంగా ఎన్నికైన ట్రెజరర్ నారాయణ రావు మాట్లాడుతూ డా. మునిర్ పేదల డాక్టర్ గా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన స్పూర్తి తో మేము సైతం సేవా రంగంలో కొనసాగుతామని అన్నారు. డా. మునిర్ అహ్మద్ షరిఫ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలురకాల సేవా కార్యక్రమాలు చేయడం ఉన్నతమైన ఆశయంతో లయన్స్ క్లబ్ నూతన కమిటీ కి మా జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులందరి తరపున అభినందనలు తెలుపుతూ వారికి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలను చల్లంగ చూడమ్మా



– భద్రకాళి అమ్మావారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

శ్రీ భద్రకాళీ శాకాంబరీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గురువారం అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఓరుగల్లు భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రి కొండా సురేఖ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొండా సురేఖ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పూజించిన మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు పోవాలని మంత్రి కొండా సురేఖ ప్రార్థించారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం..



**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన మంతూర్తి శ్రీనివాస్ – స్వప్న దంపతుల కుమార్తె " మంతూర్తి సాన్విక " పుట్టినరోజు సందర్భంగా మంతూర్తి శ్రీనివాస్ – స్వప్న దంపతుల సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండ లోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 413వ రోజు ఆశీర్వాద భోజనం అన్నదాన (అన్న ప్రసాదం) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంతూర్తి శ్రీనివాస్ – స్వప్న, మంతూర్తి సాన్విక, మంతూర్తి రియాన్షి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్లి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అడ్డుకోవాలని
# ఊరుకునేది లేదు



## – కేయూ విద్యా సంఘాల ఐక్యకాచరణ కమిటీ

**వేద న్యూస్, హన్మకొండ :**

కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను స్వాగతిస్తున్నామని కాకతీయ యూనివర్సిటీ వీ.సి వైస్ చాన్సర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకొస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అడ్డుకుంటే ఊరుకునేది లేదన్నారు. బీఆర్ఎస్వీ విద్యార్థి సంఘం పేద విద్యార్థుల భవిష్యత్తు ను పక్కనపెట్టి ఇంటిగ్రేటెడ్ స్కూల్ పై రాజకీయం చేసి అడ్డుకోవాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. యూనివర్సిటీలను నిర్వీర్యం చేసి యూనివర్సిటీ భూములను కబ్జాలు జరిగింది బిఆర్ఎస్ ప్రభుత్వం సమయంలోనే జరిగిందన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలు తీసుకొచ్చి ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేసిన ఘనత బి ఆర్ఎస్ పార్టీది అన్నారు. ఇన్ని ఘనకార్యాలు చేసిన పార్టీ అనుబంధ విద్యార్థి సంఘానికి యూనివర్సిటీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఇప్పటికైనా వారి పద్ధతిని మార్చుకొని పేద విద్యార్థుల భవిష్యత్ కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకొస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూలు స్వాగతించాల్సిందిగా వారు కోరారు. తక్షణమే ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు యూనివర్సిటీ అధికారులు స్థలం కేటాయించి పనులు ప్రారంభించాలని విద్యార్థి సంఘాల ఐక్యకారి చరణ కమిటీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు సారయ్య, వంశీ కృష్ణ, మేడ రంజిత్ కుమార్, రాజునాయక్, కన్నం సునీల్, బొట్ల మనోహర్, కడపాక రాజేందర్, సాయి, కృష్ణ, బీసీ సంఘం కేతపాక ప్రసాద్, ప్రదీప్, రవి,అలువల కార్తీక్, రాకేష్, కృష్ణ, లోక్ నాయక్, సౌరం రాహుల్ వర్ధన్, నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ తీగల ప్రేమ్ కుమార్, మరియు కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073